క్లుప్తంగా

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

దమ్మపేట: లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయం ముగిసిన అనంతరం నిబంధనలు ఉల్లంఘిస్తే, ఎన్నికల నిబంధనల మేరకు చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని, దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు(శనివారం) సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగుస్తుందని, సమయం ముగిశాక పార్టీల ప్రచారాలు, ర్యాలీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండల పరిధిలోని వైన్స్ షాపులు ఎన్నికలు పూర్తయ్యే వరకు తెరవకూడదన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా


రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న మాజీ సర్పంచ్‌లు

అశ్వారావుపేటరూరల్: బీఆర్‌ఎస్ పార్టీకు పలువురు మాజీ సర్పంచ్‌లు, నాయకులు శుక్రవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండలంలోని తిరుమలకుంట పంచాయతీ తాజా, మాజీ సర్పంచ్‌లు సున్నం సరస్వతి, సున్నం రామలక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ జుజ్జూరి రాంబాబు, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లుకొండ చెన్నారావు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతరావుకు పంపించినట్లు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

చర్ల రూరల్ : మండలంలోని సత్యనారాయణపురంలోని పీహెచ్‌సీలో శుక్రవారం డాక్టర్ దివ్యనయన గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తశాతం మెరుగుపడే విధంగా ప్రతీరోజు ఆకుకూరలలు ఆహారంలో తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ సత్యనారాయణ, హెచ్‌ఈఓ బాబూరావు, స్టాఫ్‌నర్సు అనసూర్య, హెల్త్ అసిస్టెంటు సమ్మక్క, ఆశ కార్యకర్తలు నాగమణి, కాంతమ్మ, సుశీల, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ కాలనీకి చెందిన కార్పెంటర్ ఎడారి బాబురావు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ శుక్రవారం ఆర్థిక సాయం అందజేసింది. బాబురావు వైద్యఖర్చుల నిమిత్తం రూ.5,900 వేల నగదు యూనియన్ అధ్యక్షుడు మధుసూదనాచారి అందజేశారు. కార్యదర్శి అప్పారి రాము, ఉపాధ్యక్షుడు ఎలా సత్యనారాయణ, కోశాధికారి కడార్ల రాము, ఎస్‌కె.షరీఫ్, కాకరపర్తి త్రిమూర్తులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం

భద్రాచలంటౌన్: పట్టణంలోని కూనవరం రోడ్డులో మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్ (సరోజిని వృద్ధాశ్రమం)లో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాజేడు మండలం మాజీ ఎంపీఓ ఎడవల్లి లక్ష్మి నరసింహరావు 2వ వర్ధంతి సందర్భంగా కుటుంబసభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు, అనాథలకు అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. రజని, వెంకట లక్ష్మి, జానకి, దేవి, ప్రశాంతి, చిరు వెంకట సాయి కృష్ణ, మౌనిక, ఉమాదేవి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు మెరుగైన భోజనం పెట్టాలి


కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా

అశ్వాపురం: మండల పరిధిలోని మిట్టగూడెంలోని గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన భోజనం పెట్టాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. సరైన భోజనం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వప్నకుమారి మాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి జీసీసీ, సివిల్ సప్లయీస్ వారు కొత్త బియ్యం సరఫరా చేయడంతో అన్నం మెత్తగా అవుతోందని అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

మొదలుపెట్టి.. వదిలిపెట్టి..

ములకలపల్లిలో నిలిచిన సెంట్రల్ లైటింగ్ పనులు
- పనులకు బ్రేక్‌తో స్థానిక వ్యాపారుల ఇక్కట్లు
- మరో పక్క విస్తరణ వెడల్పుపై కానరాని స్పష్టత


ఆర్‌అండ్‌బీ పరిధిలోని కాంక్రీట్ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం (ఫైల్)

ములకలపల్లి: ములకలపల్లి మండలకేంద్రంలో మొదలుపెట్టిన సెంట్రల్ లైటింగ్ పనులల్లో పురోగతి కనిపించడంలేదు. పనులు ఆగిపోయి నెల రోజులు దాటుతుండటంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో 1.2కి.మీ మేరా సెంట్రల్ లైటింగ్, డివైడర్, ఫోర్‌లైన్ బీటీ రోడ్డు నిర్మాణానికి గత బీఆర్‌ఎస్ హయాంలో రూ. 5.75 కోట్ల నిధులు మంజూరయ్యాయి, అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పనులు ప్రారంభించగా ఎన్నికల నేపథ్యంలో పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

ఆరంభ శూరత్వమే...

ఫిబ్రవరిలో కదలిక మొదలై ఆర్‌అండ్‌బీ పరిధిలోని నిర్మాణాలను తొలగించాలని మార్కింగ్ వేసిన ఆశాఖ అధికారులు స్థానికులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇళ్ల ఎదుట ఏర్పాటు చేస్తున్న రేకుల షెడ్లు, కాంక్రీట్ నిర్మాణాలను సైతం తొలగించి, అధికారులకు సహకరించారు. పనులన్నీ సకాలంలో పూర్తవుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురయింది. తమ పరిధిలోని నిర్మాణాలను తొలగించిన తర్వాత అర్ధాంతంగా పనులను నిలిపివేశారు. హడివుడి చేసి, యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల ముంగిళ్లలోని అరుగులను సైతం పగులగొట్టి, గోతులమయంగా మార్చి, ఇప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సుమారు నెల రోజులకుగాపైగా ఎలాంటి పనులు చేయకపోయినా, సంబంధితశాఖ అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

ఎటూతేలని పంచాయితీ..

సెంట్రల్ పనుల్లో రోడ్డు విస్తరణ అంశం ప్రధాన సమస్యగా మారింది. రోడ్డుకు ఇరువైపులా యాభై అడుగుల మేరా నిర్మాణాలు తొలగించాలని ఆర్అండ్‌బీశాఖ అధికారులు ఆదేశించారు. అయితే ఐదు అడుగులు తగ్గించి, 45 అడుగులకే పరిమితం చేయాలని స్థానికులు, చిరువ్యాపారులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ 45 అడుగులకు సమ్మతించడం, వీరికి బీజేపీ, జనసన పార్టీలు సైతం మద్దతు ప్రకటించారు. అయితే అభివృద్ధికి అడ్డురావద్దని, 50 అడుగుల మేర తొలగించాల్సిందేనని సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు పట్టుబట్టారు. దీంతో విస్తరణ 50 అడుగులా లేక 45 అడుగులా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆరంభశూరత్వంగా పనులు మొదలుపెట్టగా, ఆవెంటనే నిలిచిపోవడం, నెల రోజులుదాటినా అసలు పనులే జరుగకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మళ్లీ మొదలయ్యేలా చూడాలని అధికారులను కోరుతున్నారు.

పనులు పూర్తి చేయాలి



హడావుడిగా పనులు ఆరంభించి, నిర్మాణాలు తొలగించేలా ఒత్తిడి చేశారు. అందరూ సహకరించి, స్వచ్ఛందంగా తొలగించారు. దీంతో ఇళ్ల ముందు ఫ్లోరింగ్‌సైతం పగులగొట్టి, గోతులమయంగా మార్చి పనులే చేయట్లేదు. త్వరగా పనులు పూర్తిచేయాలి
– పువ్వాల శ్రీనివాస్, ములకలపల్లి.

త్వరలో పూర్తి చేస్తాం

అనివార్య కారణాల వల్ల పనులు ఆగిపోయాయి. త్వరలోనే పనులు మళ్లీ మొదలుపెడతాం. సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.
– లక్మానాయక్, ఏఈ, ఆర్‌అండ్‌బీ ఏఈ

ఎండలో విలవిల..

హడావుడిగా తాత్కాలిక నిర్మాణాలు తొలగించడంతో, మండిపోతున్న ఎండలకు స్థానికులు విలవిలాడిపోతున్నారు. రేకులషెడ్లు, నిర్మాణాలు కూడా తీసేయడంతో ఇంటి ముందుకు నిలువనీడలేక అవస్థలు పడుతున్నారు. చిరువ్యాపారులు గత్యంతరం లేక తాత్కాలిక పందిళ్లు వేసి, కాలం వెళ్లదీస్తున్నారు.


ఎండలకు తాళలేక ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక పందిరి

అమ్మను మించిన దైవం లేదు

● భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ డేవిడ్‌రాజ్


మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఏపీఓ డేవిడ్‌రాజ్

భద్రాచలంటౌన్: సృష్టిలో అమ్మను మించిన దైవం లేదని, ప్రేమను పంచాలన్న దండించాలన్న దగ్గర తీసుకోవాలన్న తల్లికి మాత్రమే సాధ్యమని ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐటీడీఏ కార్యాలయంలో పలు విభాగాల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనకు ఏమి కావాలన్నా తల్లిని తప్పా తండ్రిని అడగమని ఏ కార్యం ప్రారంభించిన ముందుగా తల్లి దీవెనలు తీసుకుంటామని మనకు దెబ్బలు తగిలిన ఏ ఆపద వచ్చిన ముందుగా తలుచుకునేది తల్లిని మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఆదినారాయణ, ప్రమీలబాయ్, సంధ్య, సులోచన, మాధవి మహిళలు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓట్ల బహిష్కరణ సరికాదు..


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గుండాల: ఓట్లను బహిష్కరించడం సరికాదని, ఓటు హక్కును వినియోగించుకుంటే ఆ తర్వాత సమస్యలు పరిష్కారం అయ్యేందుకు తాము సహకరిస్తామని టేకులపల్లి సీఐ సురేష్ అన్నారు. శుక్రవారం పెద్దవెంకటాపురం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. గురువారం తమ గ్రామాభివృద్ధి జరగడం లేదని, తాము ఈ పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తున్న గ్రామస్తులు తీర్మాణం చేసుకున్న సంఘటన విధితమే. కాగా ఈ సందర్భంగా ఆ గ్రామం వెళ్లిన సీఐ వారితో మాట్లాడుతూ.. అభివృద్ధి అనేది క్రమక్రమంగా జరుగుతూనే ఉంటుందని, ఎన్నికలను బహిష్కరించడం నేరమన్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల ద్వారా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సమస్యలపై తామే స్వయంగా ఐటీడీఏ భద్రాచలం తీసుకెళ్తాం అంటూ భరోసా కల్పించారు. అభివృద్ధిని వెంటపడి చేయించుకోవాలని, ఇలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. దీంతో గ్రామస్తులు కొందరు ససేమిరా అనగా.. మరికొందరు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై రతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న వేణుగోపాల్

అశ్వారావుపేట: ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని అశ్వారావుపేట తహసీల్దార్ కృష్ణప్రసాద్ సెక్టార్ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సెక్టార్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శనివారం(నేడు) సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచారం అనుమతులు ముగిసిపోతాయని, ప్రచారాన్ని అన్ని పార్టీలు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని బూత్‌లలో మౌళిక వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను ఖమ్మం శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్‌కు చేర్చాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


అశ్వారావుపేటరూరల్: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అశ్వారావుపేటరూరల్: కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పార్టీ నాయకులు జూపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, రేమళ్ల కేధార్‌నాథ్, అల్లాడి రామారావు(అబ్బాయ్), నరాల శ్రీను, నల్లపు నరసింహారావు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రఘురాంరెడ్డి విజయం కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. వేముల రమణ, నరసింహారావు, నరేష్, షేక్ గఫర్, దస్తగిరి, సుభాని, ఖాదర్ పాల్గొన్నారు.

చండ్రుగొండ : ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ మండలంలోని తిప్పనపల్లి, సత్యనారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో కోరారు. నాయకులు రజాక్, బాలు, ప్రసాద్, బాణోత్ ధర్మ పాల్గొన్నారు.

బీజేపీతో ప్రజాస్వామ్యానికే ముప్పు



దమ్మపేట: మాట్లాడుతున్న అమర్లపూడి రాము

అశ్వారావుపేటరూరల్: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లుతుందని సీపీఐఎంఎల్-మాస్‌లైన్(ప్రజాపంథా) పార్టీ జిల్లా నాయకులు కంగాల కల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కావడిగుండ్ల గ్రామంలో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. మాజీ సర్పంచ్ కంగాల లక్ష్మీ, ఎంపీటీసీ వాసం బుచ్చిరాజు, నాయకులు కంగాల వెంకటేష్, కన్నయ్య, బాడిస ఏసుబాబు, సత్యం పాల్గొన్నారు.

దమ్మపేట: ఫాసిస్టు, మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. మండలపరిధిలోని లింగాలపల్లి, గొర్రెగుట్ట, గుండుగులపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లు కోరారు. నాయకులు కుర్సం ముత్యాలరావు, చాపా ముత్యాలరావు, పండూరి వీరబాబు, వాడె గిరి, ఉపాధి కూలీలు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


భద్రాచలంటౌన్: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

అశ్వాపురం: బీఆర్‌ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలకు మజ్జిగ, నిమ్మరసం, అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మర్రి మల్లారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, కంచుగట్ల వీరభద్రం, గద్దల రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని సమితిసింగారం, రామానుజవరం, పగిడేరు తదితర గ్రామపంచాయితీ గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఎంపీటీసీ రమ్య, నాయకులు చెన్నకేశవులు, వేర్పుల సురేష్, నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో కవిత గెలుపు కాంక్షిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్, ఆకోజు సునీల్ కుమార్, పడిసిరి శ్రీనివాస్, కాపుల సూరిబాబు, పట్టాభి, నర్సింహులు, సీతామహాలక్ష్మీ, రమాదేవి, శివ, అప్పారావు, దానియేలు ప్రదీప్, నర్సమ్మ, పూజల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చర్లరూరల్: మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు వాడవాడలా ప్రచారాన్ని నిర్వహించారు. చర్లలోని పూజారిగూడెం, అంబేద్కర్ నగర్, లక్ష్మికాలనీలలో తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. నాయకులు దొడ్డి తాతారావు, చింతా నాగబాబు, ముమ్మినేని అరవింద్, యస్దీ అజీజ్, ఇర్పవడ్ల రాము, కాకి అనిల్, సృజన్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పంజా రాజు పాల్గొన్నారు.

లక్ష్మీకాలనీలో జ్వరాలు అదుపులోకి..


చికిత్స నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చర్ల రూరల్: కొద్ది రోజులుగా చర్ల మండలంలోని లక్ష్మీకాలనీ గ్రామంలో విజృంభించిన జ్వరాలు అదుపులోకి వచ్చాయని కొయ్యూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. ఇటీవల కాలంలో లక్ష్మీకాలనీలో జ్వరాల బారినపడి ఒకే కుటుంబంలోని ఇద్దరు అన్నదమ్ములు వారం రోజుల వ్యవధిలోనే మృత్యువాత పడడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమై జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు వైద్య శిబిరాలను కొనసాగించాలని ఆదేశించడంతో ఇంకా వైద్య శిబిరాలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇద్దరు కొడుకులను కోల్పోయిన తల్లి లక్ష్మి ఆరోగ్యం మెరుగుపడిందని వైద్యులు తెలిపారు. ప్రతీరోజు గ్రామంలోని వారికి చికిత్స అందించామన్నారు.

‘మోదీని సాగనంపుదాం..’


మాట్లాడుతున్న ఐలయ్య

చండ్రుగొండ: నియంతృత్వ పోకడలతో పదేళ్లుగా దేశాన్ని అస్తవ్యస్తం చేసిన కేంద్రంలోని మోదీ పాలనను సాగనంపుదామని సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి రెండు మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పుల్లయ్య, ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, రాయి రాజా, ఆర్ వెంకటాచారి పాల్గొన్నారు.

ఆదివాసీల హక్కుల కోసం పోరాటాలు


మాట్లాడుతున్న చందా లింగయ్య

చర్ల: ఆదివాసీల కోసం పోరాటాలు సాగిస్తున్న ఉద్యమ నాయకుడు చందా లింగయ్యను పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని జీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన చర్లలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న చందా లింగయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం చర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగయ్యను పార్లమెంట్‌కు పంపడంతో ఆదివాసీల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆయన అన్నారు. అనంతరం చందా లింగయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం రాజకీయాలన్నీ కలుషితమయ్యాయని ఆదివాసీలంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు.

మతతత్వ పార్టీని మట్టి కరిపించాలి

చర్ల: కేంద్రంలో పదేళ్లుగా పాలన సాగిస్తూ దేశాన్ని భ్రష్టు పట్టించిన మత తత్వ పార్టీ బీజేపీని మట్టి కరిపించేందుకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాదరావు కోరారు. శుక్రవారం చర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. దేశానికి కాంగ్రెస్‌తోనే సుభిక్ష పాలన అందుతుందన్నారు.

ఘనంగా బసవేశ్వరుడి జయంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

ములకలపల్లి: మహాత్మా బసవేస్వర మహారాజ్ జయంతిని ములకలపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ములకలపల్లి శాఖ, హిందూ నగరవాహని సంయుక్త ఆధ్వర్యంలో బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సామరస్యతా ప్రముఖ్ గొడ్ల రాజు, వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు డాక్టర్ కారంపూడి సత్యనారాయణరాజు, ఉపాధ్యక్షుడు పువ్వాల శ్రీనివాసరావు, బీజేపీ మండలాధ్యక్షుడు అనుమల శ్రీను, పెండ్యాల అప్పన్న, అత్యం సాయి, పుల్లూరు వేణుగోపాల్, శనగపాటి సీతయ్య, రాము, రాకేశ్, పానుగ్నారు భాను పాల్గొన్నారు.

పీవీ రావు ఆశయ సాధనకు కృషి

భద్రాచలంటౌన్: మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పీవీ రావు ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజు అన్నారు. స్థానిక ఏఎంసీ కాలనీలో శుక్రవారం పీవీ రావు జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, శాంతిరాజు, జశ్వంత్, కార్తీక్, దర్శన్‌బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్‌ను గెలిపించాలి

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్‌బాబు, చంద్రకళ, సదర్‌లాల్, మురళి, కమటం నరేష్, పర్వత నరేష్, తూము వీరరాఘవులు, బేతం రామకృష్ణ, చెంచల రాము, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

చండ్రుగొండ : మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దార బాబు, భోగి కృష్ణ, మెడా మోహన్ రావు, బోగనబోయిన కోటేశ్వరరావు, ఎస్డీ రసూల్, దారావత్ రామారావు, సూరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నామాను అధిక మెజార్టీతో గెలిపించాలి


అన్నపురెడ్డిపల్లి: ప్రచారంలో నాయకులు

అన్నపురెడ్డిపల్లి: బీఆర్‌ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావును గెలిపించాలని పార్టీ మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ కోరారు. శుక్రవారం మండలంలోని ఊటుపల్లి పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. నాయకులు వేముల హరీష్, బోయినపల్లి గోపీనాథ్, వెంకటేష్, ఉప్పతల శ్రీను, నూనె చంటి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

అశ్వారావుపేటరూరల్: నామ నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని సుద్దగోతులగూడెం, బచ్చువారిగూడెం, జెట్టివారిగూడెం, నందిపాడు, అశ్వారావుపేటలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేర్వేరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, యూఎస్ ప్రకాశ్ రావు, అంకత మల్లికార్జున్‌రావు, తాడేపల్లి రవి, యాట్ల మహేశ్వరరావు, బైట ధర్మారావు, బైట గోపలరావు, ఉమ్మల బాబురెడ్డి పాల్గొన్నారు.

దమ్మపేట: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మండలంలో ప్రచారం నిర్వహించారు. సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, పాకనాటి శ్రీను, లక్ష్మినారాయణ, పసుమర్తి వీరేశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

ములకలపల్లి: నామా నాగేశ్వరావును గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు మండలంలో ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీటీసీ శనగపాటి మోహరమణి, శనగపాటి సీతారాములు, పుష్పాల హనుమంతు, నాగేశ్వరరావు, పువ్వాల రమేశ్, చంద్రం, జానకి, హరనాథ్, సీతయ్య, శ్రీరాముల సురేశ్‌చారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.